# “పొణకా కనకమ్మకు”“భారతరత్న” ఇవ్వాలి





## సామాజిక సమరసతా వేదిక సమావేశం లో నేతల సూచన

స్వర్ణ సాగరం బుచ్చిరెడ్డిపాలెం జూన్ 10

బడుగు,బలహీనవర్గాల సంక్షేమం కోసం నిరంతరం తపించి, మహిళా సాధికారతకు బాటలు వేసి ఎందరో జీవితాలలో వెలుగులు నింపిన పొనకా కనకమ్మకు భారతరత్న ఇవ్వాలని సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పెద్దూరు శ్రీ గోపాలకృష్ణయ్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పొణకా కనకమ్మ 134వ జయంతి వేడుకలను బుధవారం సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తీవ్ర కరువు పరిస్థితులు ఎదురైనప్పుడు చల్ల,గంజి కేంద్రాలను నడిపి ప్రజల ఆకలి తీర్చారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆమె స్థాపించిన పల్లిపాడులోని పినాకిని సత్యాగ్రహ ఆశ్రమాన్ని పిల్లలతో కలిసి సందర్శించి, మహాత్ముడి సిద్ధాంతాలైన అహింస, సత్యాగ్రహం, గాంధీయవాదం నేటి తరాలకు బోధించాలన్నారు. వందేళ్ల క్రితం కస్తూరిదేవి స్కూల్ రూపకల్పన చేసి ఎందరో బాలికల జీవిత పూదోటలో అక్షరాలు పూయించారని కొనియాడారు. 2500 కోట్లకు పైగా ఆస్తులను సమాజం కోసం దానం చేసి, చదువు, సాధికారతకు ప్రతీకగా నిలిచిన పొణకా కనకమ్మకు భారతరత్న ఇవ్వాలన్నారు. ఆమె జయంతి సందర్భంగా విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేసి ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక గౌరవాధ్యక్షులు రమణయ్య, అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శులు గండికోట సుధీర్ కుమార్, రాయపూడి శరత్ బాబు, మహిళా ప్రముఖ్ అనిత,సభ్యులు గుంజి నాగభూషణం ఇనుగూరు సుబ్బారావు, విశ్రాంత ఉపన్యాసకులు కటకం వెంకటసుబ్బయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తోటపల్లి గూడూరు లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం





## బూత్ లెవెల్ ఏజెంట్స్ కు ప్రత్యేక శిక్షణ

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం జూన్ 10

భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటర్ల జాబితా ప్రక్షాళనకై ప్రవేశపెట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) పై బుధవారం మండల కేంద్రంలో టిడిపి ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రధానంగా అర్హులైన ఓటర్లు ఓటర్ జాబితాలో ఉండే విధంగా జాబితా రూపొందించే క్రమంలో ప్రక్షాళన చేయనున్నారు ఇందుకోసం కొన్ని మార్గదర్శకాలను రూపొందించారు 2002 సంవత్సరం ఓటర్ జాబితా అదే విధంగా 2026 ఓటర్ జాబితా సరిచూచుకుంటూ బూత్ లెవెల్ ఏజెంట్లు బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని ఈ సమావేశంలో సూచించారు. టిడిపి మండల అధ్యక్షులు కొణతం రఘు బాబు అధ్యక్షత వహించిన సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నెంజితేంద్రనూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర డైరెక్టర్‌షేక్ అల్తాఫ్ తోటపల్లి గూడూరు సహకార బ్యాంక్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి విజయ డైరీ డైరెక్టర్ వరిగొండ నేతకోడూరు శ్రీనివాసుల రెడ్డి(చినబాబు రెడ్డి)సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాసులు మాగుంట రమణారెడ్డికోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులుబాబు నాయుడుఅనిల్ చౌదరిఏఎంసీ డైరెక్టర్‌సుష్మితా రెడ్డికర్బూరం శ్రీనివాసుల రెడ్డిసౌత్ ఆములూరుసాగు నీటి సంఘంఅధ్యక్షులు గుడ్లూరు గోపాల్ నాయుడుకోడూరు మాజీ నీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్ మొగిలిగుంట పోతన సోమశేఖర రెడ్డిచావా కోటయ్య నాయుడువెంకన్నపాలెంసాగు నీటి సంఘం అధ్యక్షులుచింతా సీతారామయ్యసుమన్ ఇంగిలాల చైతన్య కమతం నాగేంద్రఆయా గ్రామాల నేతలు కార్యకర్తలు హాజరైనారు

# కాణిపాక స్వామి వారి నీ దర్శించుకున్న ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వి గోపాలకృష్ణరావు

## స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఈవో పెంచల కిషోర్



కాణిపాకం, స్వర్ణ సాగరం జూన్ 10

గణనాధుని సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాల కృష్ణారావు , కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 10

శ్రీ పొట్టి శ్రీరాములు వాకర్స్ క్లబ్.అధ్యక్షులు శింగం శెట్టి మురళీ మోహన్ రావు నిర్వహణలో..బాలయ్య బాబు సైన్యం అధ్యక్షులు వై.రవి ఆధ్వర్యంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు.. బాలాజీ నగర్ లోని గీతామయి వృద్ధుల ఆశ్రమం లో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా రఘు మ్యాజిక్ షో మరియు యోగా గురు రవీంద్ర గారిచే యోగా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అలాగే బాలయ్య బాబు పుట్టిన అదే రోజు పుట్టిన మన బాలయ్య బాబు అభిమాని అయిన షేక్.అబ్దుల్ మజీద్ జన్మదిన వేడుకలు కూడా ఘనంగా నిర్వహించి.. ఘనంగా సత్కరించి.. ఆయనకు బాలయ్య బాబు అందించిన అవార్డు (షీల్డ్) ను అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వృద్ధులకు అన్నదానం,వస్త్రదానం మరియు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. శ్రీపొట్టి శ్రీరాములు వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శింగం శెట్టి మురళీ మోహన్ రావు గారు,వాకర్స్ డిస్ట్రిక్ట్ 203గవర్నర్ నలుబోలు.బలరామయ్య నాయుడు,బాలయ్య బాబు సైన్యం అధ్యక్షులు వై.రవి గారు,జాలీ వాకర్ షేక్.అబ్దుల్ మజీద్,ఎ.జయప్రకాష్, పప్పులక్ష్మీ నారాయణ, జి.సుబ్రమణ్యం,శింగంశెట్టి అభిషేక్,మదన్ మోహన్,ఎన్.జయరామయ్య వై.రవిబాబు, రచపాలెం రఘు,శీనయ్య,సత్యం,కృష్ణ,ఎం.డీ.నగ్మా,గోవర్ధన్,203 డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ శ్రీమన్నారాయణ,కేశవులు,పెంచల నరశింహం,దుకాన్ దార్ అమ్జద్ భాయ్,యోగా రవీంద్ర,కుటుంబ సభ్యులు.షేక్.మహమ్మద్ అలీ,అల్ఫాజ్ తదితరులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో శ్రీపొట్టి శ్రీరాములు వాకర్స్ క్లబ్ సభ్యులు,బాలయ్య బాబు అభిమానులు భారీ సంఖ్యలో హాజరు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర




కాణిపాకం, స్వర్ణ సాగరం జూన్ 10

కాణిపాక స్వామివారిని దర్శించుకున్న ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర.కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ని దర్శించుకుని సుప్రభాతం, మరియు ప్రత్యేక అభిషేక సేవలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర , వారి కుటుంబ సభ్యులు స్వామివారి సేవలో పాల్గొన్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వామివారి జ్ఞాపికను అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు , మరియు ఈ.వో పెంచల కిషోర్ , తరువాత దేవస్థానం అతిథి గృహం నందు జిల్లా పర్యటన కు విచ్చేసిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ , ఆలయ అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రివర్యులతో చర్చించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు డిఎస్పి వెంకటరమణ, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు, దేవస్థానం ఏఈవోలు రవీంద్రబాబు, ధనపాల్, సూపర్డెంట్ వాసు, సీఐ శ్రీధర్ నాయుడు, తనంపల్లి ఎస్సై రమేష్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నాయుడుపేటలో రైల్వే గేటు సమస్యపై మాదిగల గళం


## మందకృష్ణ మాదిగ జోక్యం కోరుతూ వినతి



నాయుడుపేట(స్వర్ణసాగరం)జూన్ 10

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను బుధవారం హైదరాబాదులో జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాయుడుపేట పరిధిలోని ఎన్ఎస్ఆర్ కాలనీ ప్రజల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రైల్వే గేటు సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు .పిల్లలు, వృద్ధులు రాకపోకల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని తెలియజేశారు.రైల్వే శాఖ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు.అధికారులు దొంగాట ఆడుతున్నట్లు స్థానికుల అభిప్రాయాన్ని వెల్లడించారు.వెంటనే ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని మందకృష్ణ మాదిగను కోరారు. నాయుడుపేటకు స్వయంగా విచ్చేసి సమస్యను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.కాలనీ ప్రజల తరఫున పోరాడాలని ఆయనను అభ్యర్థించారు.ఇదే సమయంలో మరో కీలక భూమి వివాదాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఎల్ఐసీ బిల్డింగ్ ఎదురుగా ఉన్న 14 సెంట్ల భూమి కబ్జా ప్రయత్నా లు జరుగుతున్నాయని తెలిపారు.ఈ భూమి విన్నమాల కాలవకు ఆనుకుని ఉండటం వల్ల ప్రాధాన్యత ఎక్కువగా ఉందన్నారు.కొందరు వ్యక్తులు అక్రమం గా భూమిని ఆక్రమించేందుకు ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు.ఈ కబ్జా ప్రయత్నాలు ఆపాలని ఆయనను కోరారు.ఈ భూమిపై బాబు జగజ్జీవన్ రావ్ భవన నిర్మాణం చేయాలనే సామాజికవర్గం కలఉందనిపేర్కొన్నారు కబ్జా జరిగితే ఆ కల నెరవేరదని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.సామాజిక న్యాయం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మార్పీఎస్ నాయకత్వం ముందుకు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో పలువు ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోవెరపాలెం పరామర్శలోమాజీ మంత్రి కాకాణి




తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 10

మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిగోవర్ధన రెడ్డి బుధవారందివంగత కుడుముల శేషమ్మ అంత్యక్రియలకు హాజరైనివాళులు అర్పించారుకుటుంబానికి సానుభూతి ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ “వెన్నుపోటుకు” “రెండేళ్ల”నిరసనలు విజయవంతం చేశామన్నారు. ఈనెల 12వ తేదీ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కూటమిపాలనలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమైనట్లు చెప్పారు కోవెరపాలెం మాజీ సర్పంచ్ వైకాపా సీనియర్ నాయకులుతలమంచి సురేంద్రబాబు గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు పారదర్శకంగా చేసినట్లు అభినందించారుపనిలో పనిగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై విమర్శలు చేశారు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై బహిరంగ చర్చకు మొహం చాటేసారని అన్నారు.ఈ పరామర్శలోవైకాపా సీనియర్ నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ తదితరులు ఉన్నారు

# మాజీ మంత్రి “కాకాణిని”ఘనంగా సన్మానించిన“తలమంచి”

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 10



మండలంలోని కోవెరపాలెం గ్రామానికి బుధవారం వచ్చిన మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిగోవర్ధన రెడ్డి నిగ్రామ మాజీ సర్పంచ్‌వైయ స్సార్సీపీలో కీలక బాధ్యతలు నిర్వహించిమాజీ సీఎం దివంగతవైయస్ రాజశేఖర్ రెడ్డికిఅదే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిఅభిమాని మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగ్రామాభివృద్ధిలో కీలకపాత్ర నిర్వహించిన తలమంచి సురేంద్రబాబు మాజీ మంత్రికిఅత్యంత ప్రేమతో స్వాగతం పలికిశాలువాతో సత్కరించారు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు.





**స్వర్ణ సాగరం.రామకుప్పం జూన్ 10**

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను కుప్పం నియోజకవర్గం పరిధిలోని గుడిపల్లి మండల కేంద్రంలోని రాళ్ల గంగమ్మ దేవాలయంలో కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘాల అధ్యక్షుడు జిఎం రాజు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రాళ్ళగంగమ్మ దేవాలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఏర్పాటు చేసిన ౫×= శిక్షణా కార్యక్రమంలో పాల్గొని రైతులకు 50% సబ్సిడీ ల పశువుల దానాను పాడి రైతులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటన జీవితంలో అనేక రికార్డులను నెలకొల్పి ఇటు రాజకీయ రంగాల్లో కూడా రాణించి ప్రజాసేవ చేస్తూ తల్లి పేరు అన్న ఉన్న బసవతారకం ఆసుపత్రి ద్వారా వేలాదిమంది పేద ప్రజలకు వైద్యం అందిస్తున్న గొప్ప హృదయం నందమూరి బాలకృష్ణదేనని ఆయన సేవలను కొనియాడారు, స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఆయన కేక్ కత్తిరించి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బు, మాజీ అధ్యక్షులు బాబు నాయుడు, హేమాంబర గౌడు, మాజీ జెడ్పిటిసి బేటప్ప నాయుడు, మండల పరిధిలోని ఇతర ముఖ్య నేతలు పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# మద్దిలయ్య గారి పల్లి గ్రామస్తులు తిరుమలకు పాదయాత్ర



**స్వర్ణ సాగరం పూతలపట్టు 10**

పూతలపట్టు మండలం మద్దిలయ్య గారి పల్లి గ్రామస్తులు రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి గుడి కుంభాభిషేకం నిర్వహించారు. 41 రోజులు గ్రామస్తులు గోవింద మాల ధరించి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అనంతరం తిరుమలకు పాదయాత్రగా పయనమైనారు. వెంకటేశ్వర స్వామి మొక్కుబడిగా గ్రామస్తులు అందరూ గోవింద్ మాల ధరించి తిరుమలకు పాయన మైనారు. రాజేంద్ర, బాలాజీ, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.


# రాజకీయాలతో పాటు విద్యలోనూ రాణిస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి

## - రాజకీయ శాస్త్రంలో ఎంఏ పట్టా



**మనుబోలు,స్వర్ణ సాగరం:**

రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే, విద్యా రంగంలోనూ తనదైన ముద్ర వేయాలని లక్ష్యంగా పెట్టుకున్న నెల్లూరు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి అరుదైన ఘనత సాధించారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నిర్వహించిన 12వ స్నాతకోత్సవంలో బుధవారం ఆయన రాజకీయ శాస్త్రంలో ఎంఏ పట్టాను అందుకున్నారు.మనుబోలు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన కిరణ్ కుమార్ రెడ్డి, నెల్లూరు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, రాజకీయ కార్యకలాపాల్లో బిజీగా ఉన్నప్పటికీ, ఆయన చదువుపై ఉన్న మక్కువతో ఉన్నత విద్యను కొనసాగించారు. రాజకీయ రంగంలో రాణించాలంటే ఆ విషయాలపై లోతైన అవగాహన ఉండాలన్న సంకల్పంతో రాజకీయ శాస్త్రంలో ఎంఏ పూర్తి చేశారు.ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు కిరణ్ కుమార్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ చేతుల మీదుగా ఆయన ఎంఏ పట్టాను స్వీకరించారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.."మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నెల్లూరు జిల్లాకు తలమానికంగా నిలిచింది. ఇటువంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ నుంచి పట్టా అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. విద్యకు వయస్సుతో సంబంధం లేదు. నిరంతర అధ్యయనం మనిషి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుంది" అని పేర్కొన్నారు.రాజకీయాల్లో చురుకుగా ఉంటూనే, విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన కిరణ్ కుమార్ రెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, శ్రేయోభిలాషులు ప్రత్యేకంగా అభినందించారు.




# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల బాదుడు

**సామాన్యుడు మోయలేని భారం**

**ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కంటే రెండు మూడు రెట్లు అదనంగా వసూళ్లు**

**ప్రభుత్వ నిబంధనలు గాలికివదిలేసిన ప్రైవేటు యాజమాన్యాలు**

**పుస్తకాలపై ప్రభుత్వం నిర్ణయించిన ధరలు కంటే ఐదు రెట్లు అదనపు వసూళ్లు**

**స్కూలు యూనిఫాంల పై మూడు రెట్లు అదనంగా వసూళ్లు**

**బెల్టు, షూ,ఐడి కార్డు,వగైరా వగైరాలపై బాదుడే.. బాదుడు**

**సామాన్యుడి నడ్డి విరుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు**

**ఫీజుల భారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సామా న్యులు వేడుకోలు**

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈఫీజుల బాదుడుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు విన్నపం**

**కోట స్వర్ణసాగరం జూన్ 10**

గూడూరు నియోజకవర్గంలో ముఖ్యంగా కోట మండలంలో ప్రతి విద్యా సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం కూడా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వివిధ రకాల ఫీజుల రూపంలో అధిక ఫీజులు వసూళ్లకు ప్రైవేటు యాజమాన్యాలు శ్రీకారం చుట్టాయి.మరి ముఖ్యంగా గూడూరు పట్టణంలో ఉండే ప్రైవేటు విద్యాసంస్థలు మరియు కోట మండలంలో ఉండే ప్రైవేటు విద్యాసంస్థలు సామాన్య మధ్యతరగతి కుటుంబాల మీద బాదే ఫీజులు బాదుడుకు అంతులేకుండా పోతుంది. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కంటే రెండు మూడు రెట్లు అదనంగా వసూళ్లు జరుగుతున్నట్లు సమాచారం. ప్రాథమిక తరగతులైన 1 నుండి 5 వరకు విద్యార్థులకు 15 వందల రూపాయలు విలువ చేసే పాఠ్య పుస్తకాలు 5 రెట్లు అదనంగా 6నుండి 7 వేల రూపాయలు వరకు ప్రైవేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్నారని కొంత మంది విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు.ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుకునే చిన్నారి విద్యార్థుల పట్ల భద్రతను గాలి కొదిలేశారని కాలం చెల్లిన స్కూలు బస్సులుకు రంగులు మెరుగులు దిద్ది కాలం గడిపేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.స్కూలు వాహనాలు నడిపేందుకు అనుభవం మరియు లైసెన్స్ లేని వ్యక్తులు చేత స్కూలు వాహనాలు నడిపించడం విద్యార్థుల ప్రైవేట్ విద్యాసంస్థలు అభద్రత చూపిస్తున్నారని తేట తెల్లమవుతుందని స్థానికులు గుస్సుమంటున్నారు.ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు మేనేజ్ చేయాల్సిన వారిని తాయిలాలతో మేనేజ్ చేస్తుంటే ఇక సంబంధిత అధికారులు పర్యవేక్షణ పరిశీలన ఎందుకు ఉంటాయని ప్రజలు పెదవి విరుచుకుంటున్నారు.అన్ని రకాల ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఏ తరగతికి ఎంత ఫీజు పుస్తకాల ఫీజు వంటి వివరాలు తెలిపే పారదర్శక సూచిక బోర్డులు కనిపించకపోవడం విడ్డూరం. ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా గాలికి వదిలేసి ఏమాత్రం లెక్కలేని విధంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో,సంక్షేమ హాస్టళ్లలో నిత్యం ఏదో ఒకచోట విద్యార్థులకు అందించే ఆహారం తనిఖీ చేసే అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల నాణ్యతా ప్రమాణాలపై ఎందుకు అటువైపు కన్నెత్తి చూడడం లేదు దీని వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.గడిచిన రెండేళ్లలో గూడూరు నియోజకవర్గంలో వాహన తనిఖీ అధికారుల జాడకానరవడం లేదనట్లు ఉంది. ఇకనైనా బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ విద్యా సంస్థలపై మరియు ప్రైవేటు విద్యాసంస్థలు నడిపేటువంటి స్కూలు మరియు కాలేజీ వాహనాలపై తనిఖీలు నిర్వహించి విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలు గాలికివదిలేసిన ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేసే అధిక ఫీజులను నియంత్రణ చేయాలని,పేద సామాన్య మధ్యతరగతి విద్యార్థుల అభివృద్ధి కోసం కీలక శాఖపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఈప్రైవేట్ విద్యా సంస్థలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర

**కాణిపాకం, స్వర్ణ సాగరం జూన్ 10**

కాణిపాకం మంత్రి ఇద్దరు ఎమ్మెల్యేలు నియోజవర్గ నాయకులు అందరూ కలిసి ఘనంగా నందమూరి జన్మదిన వేడుకలు నిర్వహించారు.నందమూరి నటసింహం, గాడ్ ఆఫ్ మాసస్ బాలకృష్ణ జన్మదిన వేడుకలు, కాణిపాకం ఆటో స్టాండ్ వద్ద ఘనంగా జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి, అన్న దానం కార్యక్రమం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర , పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, దేవస్థానం చైర్మన్ మణి నాయుడు బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు



నరసింహానాయుడు, ఎల్బీ నాయుడు, స్థానిక నాయకులు జయప్రకాష్ నాయుడు,హరిబాబు , వెంకటేష్ చౌదరి, నియో



జకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అభిమా నులునాయ కులుభారీగాపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# "ధీర వనిత పొణకా కనకమ్మ"ఘనంగా జయంతి వేడుకలు

**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూన్**



మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో బుధవారం ఆశ్రమ స్థలదాత, స్వాతంత్ర్య సంగ్రామంలో నెల్లూరుకు జాతీయ ఖ్యాతి తెచ్చిన ధీరవనిత పొణకా కనకమ్మ 134వ జయంతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా సేవ కమిటీ సభ్యులు కందికట్టు రాజేశ్వరి మరియు కమిటీ సభ్యులు గంట విజయశ్రీ పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు నెల్లూరు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుభావులు తమ సర్వస్వం ధారబోశారు. స్వాతంత్ర్య సంగ్రామంలో నెల్లూరుకు జాతీయ ఖ్యాతి తెచ్చిన ధీరవనిత పొణకా.కనకమ్మ మన పల్లెపాడులో ఉన్న పినాకిని సత్యాగ్రహ ఆశ్రమాన్ని 1921 ఫిబ్రవరి 7న మహాత్మాగాంధీతో స్వహస్తాలతో ప్రారంభించినప్పుడు. ఈ ఆశ్రమం కోసం కనకమ్మ గారు తన ఒంటిపైనున్న బంగారు నగలు అమ్మి విరాళంగా ఇచ్చారు. ఆనాటి నుంచి తుదిశ్వాస విడిచే వరకు ఆమె బంగారు నగలు ధరించలేదు. పల్లెపాడు పెన్నానది ఒడ్డున గాంధీ ఆశ్రమం కోసం దాదాపు 13 ఎకరాలు కొని స్వరాజ్యం సంపాదించాలనే ధ్యేయంతో ఆశ్రమానికి దానం చేసిన మహోన్నత వ్యక్తి. కందికట్టు రాజేశ్వరి మాట్లాడుతూ పొనకా. కనకమ్మ గారు దానధర్మాలే కాదు ఎన్నో స్వతంత్ర పోరాటాలు కూడా చేసిన మహోన్నత వ్యక్తి ఉద్యమకారిణి 1930లో పల్లెపాడులో జరిగిన ఉప్పు సత్యాగ్రహం కార్యక్రమంలో కనకమ్మ గారు ప్రముఖ పాత్ర వహించారు. ఆమె నాయకత్వంలో మైపాడుకు భారీ స్థాయిలో మహిళలు తరలి వెళ్ళారు, ఇలాంటి ఎన్నో ఉద్యమాలు జైలు జీవితాలు కూడా ఆమె లెక్కచేయకుండా స్వతంత్ర పోరాటంలో తనదైన ముద్ర వేశారా. కమిటీ సభ్యుల గణేసంసుమంత్ రెడ్డి మాట్లాడుతూ పోనక.కనకమ్మ గారు ఎన్నో దానధర్మాలే కాకుండా స్వతంత్ర ఉద్యమకారునిగా, రచయితగా, తనదైన సేవలు అందించారు అదేవిధంగా ఆ రోజుల్లో బాలికా విద్య కోసం కస్తూరిబా బాలికా విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు కనకమ్మ గారు ఇలాంటి మహోన్నత వ్యక్తిని గాంధీ ఆశ్రమం తరపున మరియు కమిటీ సభ్యుల తరపున స్మరించుకోవడం ఆశ్రమ బాధ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు పంటరంగి. నారాయణ కుట్టు శిక్షణ ఉపాధ్యాయురాలు సుజాత,గాంధీ ఆశ్రమ మేనేజర్ మనోజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పూతలపట్టు నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్లకు SIR కార్యక్రమంపై అవగాహన సదస్సు

**పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమాన్ని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ నిర్వహించారు.**





**స్వర్ణ సాగరం పూతలపట్టు 10**

బుధవారం చిత్తూరులోని హోటల్ భాస్కరలో జరిగిన ఈ సమావేశంలో... స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (౯×=) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు, గ్రామ కమిటీల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ కన్వీనర్లు మరియు కో-కన్వీనర్లుకు ఎమ్మెల్యే పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, ప్రతి ఓటరును చేరడానికి క్యాడర్ అంతా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# "మహాలక్ష్మి పురంలో""ప్రజల కోసం" "ముందడుగు"





## సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 10

. మండలంలోని మహాలక్ష్మి పురం లో బుధవారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ప్రజల కోసం ముందడుగు కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా సురేష్ నాయుడు మాట్లాడుతూ. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందు రాష్ట్ర ప్రజలకు ఒక నమ్మకమైన భరోసానివ్వడం అదే నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు దీవించడం జరిగింది. వాళ్ళ దీవెనలతో ఇచ్చిన మాట ప్రకారం ఈ రెండు సంవత్సరాల ప్రజాపాలనలో ప్రజల కోసం ప్రజలతో ప్రజలే మా ప్రభుత్వం అనే విధంగా ప్రజల కోసం ప్రతి అడుగు అనే నినాదంతో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని రాష్ట్రంలో 13,326 గ్రామసభలను ఒకేసారి నిర్వహించడం 53,382 గ్రామ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం 8571 కిలోమీటర్లు కొత్త గ్రామీణ రోడ్ల నిర్మాణం 4000 కిలోమీటర్లు పిపి రోడ్లు పూర్తి 25వేల మినీ గోకులాల ఏర్పాటు 157 కమ్యూనిటీ గోకులాల నిర్మాణం 58 కిలోమీటర్లు మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణం లాంటి అనేక కార్యక్రమాలకి శ్రీకారం చుట్టి వాటిని కూడా ఈ రెండు సంవత్సరాలు కాలంలోనే పూర్తి చేయడం భారతదేశంలో 24వ స్థానంలో ఉన్నటువంటి పంచాయతీరాజ్ శాఖ ఈరోజు మొదటి స్థానంలోకి వచ్చి గుర్తింపుని తీసుకురావడం జరిగింది ప్రజలు కోరుకున్న నాయకుడు ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం అనేక రకాలుగా అలుపెరగని శ్రామికుడి లాగా పని చేస్తున్నటువంటి పవన్ కళ్యాణ్ గారిని రాష్ట్ర ప్రజలు ఇలాగే వారి దీవెనలతో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో నిర్వహించే విధంగా అండగా ఉంటారని మనస్ఫూర్తిగా కోరుతూ ప్రతి గడపకు ఈ రెండు సంవత్సరాలు కాలంలో పవన్ కళ్యాణ్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలని కరపత్రాల రూపంలో ఇవ్వడం జరుగుతుంది. ప్రజలందరికీ కూడా తెలియజేయవలసిన బాధ్యత మనందరి మీద ఉంది కాబట్టి గత ఐదు సంవత్సరాలు ఆర్థికంగా వెనుకబడిపోయిన రాష్ట్రాన్ని ఒక వైపు సంక్షేమ మరొకవైపు అభివృద్ధి అనేటువంటి నినాదంతో రాష్ట్రాన్ని పరుగులెత్తిస్తున్నటువంటి కూటమి నాయకులందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానికులు పామంజీ శ్రావణ్, పామంజి మల్లికార్జున్, పల్లం రాజేష్, కోనేటి రాహుల్, పెంచలయ్య, పామంజి మనోహర్, వెంకీ, తోట రాముడు, తదితరులు పాల్గొన్నారు...

# హుజూర్‌నగర్‌లో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూన్/ 10

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం బుధవారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18, 19, 20 వార్డుల్లో నిర్వహించారు.ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పెరిక సంఘం కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు హాజరయ్యారు.రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో,మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలోని మున్సిపల్ పాలకవర్గానికి త్వరలోనే పెద్ద ఎత్తున ప్రభుత్వ నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సమస్యల త్వరితగతిన పరిష్కారమే లక్ష్యం:మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు.వార్డుల అభివృద్ధి,పారిశుధ్యం,తాగునీరు,విద్యుత్,విద్య, ఆరోగ్య రంగాల్లోని సమస్యలను గుర్తించి,అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.వైస్ చైర్మన్ మల్లికార్జున్ రావు ప్రభుత్వ ఆరు గ్యారెంటీలు,పంట మార్పిడి విధానం,మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన





కల్పించారు.

**అభివృద్ధి పథంలో వార్డులు: కౌన్సిలర్ కృష్ణ గౌడ్**

వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, చైర్మన్ చొరవతో వార్డుల్లో బోర్లు వేయించి తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించామన్నారు.

**కాలుష్య నివారణ:**పారుబాయిల్ మిల్స్ నుండి వచ్చే బూడిద కాలుష్యాన్ని తగ్గించేందుకు మిల్లర్స్ అసోసియేషన్‌తో మాట్లాడి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.పైప్‌లైన్ పనులు: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిధులు రూ.30 లక్షలతో బేతాళు పైప్‌లైన్ రిపేర్ పనులు పూర్తి చేసి, త్వరలోనే ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు.ఓటర్ల నమోదు: అర్హులైన వారు కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, బిఎల్ఓలకు సహకరించాలని కోరారు.హాజరైన అధికారులు ,ప్రజాప్రతినిధులు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సతీష్ కుమార్,ఏఈ వినోద్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ మేరిగ అశోక్ ,విద్యుత్ శాఖ లైన్‌మెన్ గురవయ్య,ఆరోగ్య శాఖ ప్రతినిధి ఇందిరాల రామకృష్ణ, వ్యవసాయ శాఖ అధికారులు ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.ప్రజల నుండి వినతులు స్వీకరించిన అధికారులు,వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ రఫీ, షేక్ సైదా, స్థానిక నాయకులు పొనుగుపాటి సత్యమయ్య, వల్లపుదాసు నారాయణ,మాజీ కౌన్సిలర్ ఎల్లమ్మ వెంకటేశ్వర్లు, రషీద్, దుర్గాప్రసాద్,నాగుల్ మీరా,మామిడి సతీష్, మెప్మా సిబ్బంది,వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు

### సొంత నిధులతో మహిళలకు కుట్టు మిషన్లు

### పంపిణీ చేసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





కొయ్యలగూడెం స్వర్ణసాగరం

పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం పట్టణం లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు జ్యేష్ట రామకృష్ణ మరియు బాలకృష్ణ ఫాన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వర్గీయ నందమూరి రామారావు విగ్రహానికి పూలమాల వేసిప్రా4 కార్యక్రమంలో తమ సొంత నిధులతో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అలాగే జగదీశ్వరి మాట్లాడుతూ ముఖ్య అతిథిగా పిలిచిన బాలకృష్ణ అభిమానులకు ధన్యవాదాలు తెలియజేస్తునని,కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బాలకృష్ణ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు,అలాగే జగదీశ్వరి మాట్లాడుతూఎవరైతే సమస్యలతో బాధపడుతున్నారో వారికి చేయూత ఇచ్చే విధంగా ఉండాలని,పేదరికం లేని సమాజం నిర్మించాలని ఒక మంచి సంకల్పంతో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ పి4 కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని,దీనికి ఎంతోమంది మార్గదర్శకులుగా తయారయ్యి,అందులో నేను ఒక మార్గదర్శిగ ఈరోజు కొయ్యలగూడెం మండలంలో మహిళలకు వారు స్వయంగా ఎదగాలని ఉద్దేశంతో పి4 లో భాగంగా కుట్టు మిషన్లు ఏర్పాటు చేసి మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని ,అలాగే ఆపదలో ఉన్నవారికి మనం చేయూత నివ్వడమే పి4 ముఖ్య ఉద్దేశం అని అన్నారు,ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ఫాన్స్ అసోసియేషన్ సంకు కృష్ణ, రచూరి మదన్, ఉప్పటి వెంకట్రావు,గంగిరెడ్ల మేఘాల దేవి,పైడి మాల రమేష్, పడమటి రవి, మట్టా టింకు ,కోడెల్లి అశోక్,దుర్గ దేవి, రమాదేవి, దుర్గారావు, మువ్వా శ్రీను, రంగా, రంజాన్, బాజీ,పండు, మట్టా వంశీ, సిద్దు, దారం రవి,మంగపేట రమేష్, మరియు కూటమి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధిపై దిశానిర్దేశం

– ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి శిక్షణ




మనుబోలు, స్వర్ణ సాగరం:

గ్రామ పంచాయతీలను సర్వతోముఖాభివృద్ధి పథంలో నడిపించే లక్ష్యంతో మనుబోలు మండల కేంద్రంలో నేడు 'గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక' తయారీపై బుధవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కె.జలాజక్షి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే ప్రతి అభివృద్ధి పని, మౌలిక వసతుల కల్పన ఈ ప్రణాళికలో భాగమై ఉండాలన్న ప్రభుత్వ నిబంధనల మేరకు, నాణ్యమైన ప్రణాళికలను రూపొందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన కల్పించాము.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రెసిడెంట్, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపిటీసీ సభ్యులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో ఏ చిన్న అభివృద్ధి పని చేయాలన్నా, నిధులు వెచ్చించాలన్నా అది తప్పనిసరిగా అభివృద్ధి ప్రణాళికలో పొందుపరచాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, శాస్త్రీయంగా నాణ్యంగా ప్రణాళికలను ఎలా సిద్ధం చేయాలనే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశాం.ఈ కార్యక్రమంలో కేవలం పంచాయతీ అధికారులే కాకుండా, మండలంలోని అన్ని లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో పాటు 'వెలుగు' విభాగానికి చెందిన గ్రామ సమన్వయకర్తలు కూడా పాల్గొనడం విశేషం. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక విఓఏ చొప్పున హాజరై, క్షేత్రస్థాయిలో గ్రామ అవసరాలను ప్రణాళికలో ఎలా ప్రతిబింబించాలో తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ, "గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక అనేది ప్రతి సంవత్సరం చేపట్టే ఒక కీలక ప్రక్రియ. ఈ ప్రణాళిక ఎంత పటిష్టంగా ఉంటే, ఆ గ్రామం అంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ శిక్షణ ద్వారా మన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారదర్శకమైన, అవసరాలకు తగ్గట్లుగా ఉండే ప్రణాళికలను తయారు చేసి, ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అధ్యక్షులు తిక్కవరపు వెంకటరమణారెడ్డి,ఎంపీపీ వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 12 ఏండ్ల పాలన.. దేశ అభివృద్ధి

– రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామచంద్రరావు



స్వర్ణ సాగరం,డోర్నకల్ జూన్ 10:

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 ఏండ్లుగా దేశ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వద్దిరాజు రామచంద్రరావు తెలియజేశారు.బుధవారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిరంతరాయంగా దేశానికి సేవలందించిన ప్రధానమంత్రిగా రికార్డ్ సృష్టించారని తెలిపారు.డోర్నకల్, కురవి మండల కన్వీనర్ వ్యాస్ లక్ష్మీనారాయణ, మండల టౌన్ అధ్యక్షులు గణేష్,దేవా,హనుమంతు, సుమన్,నగేష్,జానయ్య, ఉపేందర్,రవి,రవి నాయక్, అనిల్ రెడ్డి,నాగరాజు,సాయి తదితరులు ఉన్నారు.

# "పచ్చని భవిష్యత్తు కోసం.. విత్తన గుళికల తయారీని అందిపుచ్చుకుందాం."

– జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె .కన్నయ్య



మనుబోలు, స్వర్ణ సాగరం:

మండలంలోని మనుబోలు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పీఎండీఎస్ విత్తనాలను గుళికలుగా తయారు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె .కన్నయ్య ఆధ్వర్యంలో పీఎండీఎస్ విత్తనాలను గుళికలుగా తయారు చేసి, ముందుగా దున్నిన పొలంలో వాటిని చల్లారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎల్నినో ప్రభావాన్ని తగ్గించడం కోసం 365 రోజులు పి .యం.డి. యస్ విత్తనాలతో భూమిని కప్పి ఉంచాలని దీనివలన భూ వాతావరణం చల్లబడు తుంది.నేల సారవంతం అవుతుందని తెలియజేశారు. రసాయన ఎరువులు, పురుగుమం దుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ప్రత్యేక పద్ధతిలో తయారు చేసిన విత్తన గుళికలు నేలలో పడిన తర్వాత మొలక శాతం పెరగడంతో పాటు, మొక్కల పెరుగుదలకు అవసరమైన పోషకాలు అందిస్తాయని వివరించారు. తద్వారా సాగు ఖర్చులు తగ్గి రైతులకు లాభదాయకమైన దిగుబడులు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీకాంత్,సునీత, కావ్య గ్రామ వ్యవసాయ సహాయకులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కారు బోల్తా పలువురికి గాయాలు

పూతలపట్టు స్వర్ణ సాగరం 10



పూతలపట్టు మండలం పి కొత్తకోట సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. కర్ణాటక హోసూర్ కు చెందిన ఒక కుటుంబం తిరుమల దర్శనానికి వెళ్లి ఇంటికి వెళ్లే సమయంలో డివైడర్ను ఢీకొని కారు బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని అంబులెన్స్ సహాయంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిపై పూతలపట్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పానగల్ గంగమ్మ ఆశీస్సులు పొందిన కలవగుంట భరత్ రెడ్డి,

### జాతర మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు

### ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం అమ్మవారిని ప్రార్థించిన సంఘసేవకుడు



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తిలో అత్యంత వైభవంగా జరుగుతున్న పానగల్ గంగమ్మతల్లి జాతర మహోత్సవాల్లో ప్రముఖ సంఘసేవకుడు కలవగుంట భరత్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గంగమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన భరత్ రెడ్డికి మురళి యాదవ్ ఆధ్వర్యంలో భక్తులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. ప్రతి కుటుంబంపై గంగమ్మతల్లి చల్లని కరుణాకటా క్షాలు ఉండాలని ఆకాంక్షించారు.పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు భరత్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. జాతర మహోత్సవాల్లో ఆయన పాల్గొనడం విశేష ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్, కుమార్ రాజా, పగడాల లోకనాథం, ఈశ్వర్, శివప్రసాద్ నాయుడు, వాసు, రమేష్, రాము, శ్రీను, గోపి, దాము, ముని యాదవ్, సుశీల్, కిరణ్, మణి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై ప్రయాణికులు అవస్థలు

పెళ్లకూరు స్వర్ణసాగరం జూన్ 10.



నాయుడుపేట పూతలపట్టు జాతీయ రహదారి మార్గంలో టెంకాయ తోపు గ్రామం వద్ద ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు మరమ్మత్తులకు గురికావడంతో రహదారిపై ప్రయాణికులు అనేక అవస్థలు పడ్డారు. తిరుపతి నుండి నెల్లూరుకు ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు మార్గం మధ్యలో టెంకాయ తోపు గ్రామం వద్ద ఫ్లై ఓవర్ పై మరమ్మత్తులకు గురైంది. దాంతో ప్రయాణికులంతా రోడ్డు మీదకు చేరుకుని అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చివరకు కండక్టర్ చొరవతో అటుగా వెళుతున్న మరో బస్సులో ఎక్కడ జరిగింది.

# ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో ఏపీ సీఎం శ్రీ చంద్రబాబు నాయుడుకి,

- సాదర స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



ఢిల్లీ( శ్రీరంగరాజపురం) స్వర్ణసాగరం: జూన్ 10:

బుధవారం దేశ రాజధాని ఢిల్లీ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు ,ఏపీ కూటమి పార్లమెంటు సభ్యులతో కలిసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావును ఆప్యాయంగా పలకరించి సంభాషించడం జరిగింది.

# గిరిజన గురుకులంలో ప్రవేశాల జాతర

### 3 నుంచి 9వ తరగతి వరకు ఖాళీ సీట్లు

### లాటరీ, ప్రవేశ పరీక్షల ద్వారా విద్యార్థుల ఎంపిక

### అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి : ప్రిన్సిపాల్ విజయ్ భాస్కర్ రెడ్డి

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తి పట్టణంలోని అమరజ్యోతి కళ్యాణ మండపం వెనుక ఉన్న గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి వివిధ తరగతుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వి. విజయ్ భాస్కర్ రెడ్డి తెలిపారు.గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ ఆదేశాల మేరకు 3వ తరగతిలో 32, 4వ తరగతిలో 30, 5వ తరగతిలో 30, 6వ తరగతిలో 28, 7వ తరగతిలో 22, 8వ తరగతిలో 8, 9వ తరగతిలో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. అదేవిధంగా 3వ తరగతిలో ఇతర సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు కూడా ప్రవేశ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎస్సీ వర్గానికి 5, బీసీ వర్గానికి 2, ఓసీ వర్గానికి ఒక సీటు అందు బాటులో ఉందన్నారు.ప్రవేశాలు కోరుకునే విద్యార్థులు పాఠశాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 3, 4, 5వ తరగతుల విద్యార్థులను లాటరీ విధానంలో, 6, 7, 8, 9వ తరగతుల విద్యార్థులను ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియ ఈ నెల 15వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఉచిత విద్య, వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, క్రీడా సదుపాయాలతో కూడిన గురుకుల విద్యను సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన గిరిజన బాలురకు ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 92476 30031, 94932 53578 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు





స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ గ్రహీత నందమూరి నటగ్రహిత బాలకృష్ణ జన్మదిన వేడుకలను బుధవారం టిడిపి మాజీ అధ్యక్షుడు సుధాకర్ అన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని టిడిపి నాయకులు మరియు నందమూరి అభిమానుల ఆధ్వర్యంలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, 500 పైగా చికెన్ బిర్యాని పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రంలో తెలుగు తమ్ముళ్లకు ఏది కోరిన తన సమస్యగా భావించి తెలుగు తమ్ముళ్లకు ఆర్థిక సహాయం అందజేసి ఏకైక నందమూరి బిడ్డ బాలకృష్ణ అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య నాయుడు, చంద్ర నాయుడు, రవి నాయుడు, సింగల్ విండో అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, బాలాజీ నాయుడు, మహేష్ , రాజేష్ మరియు నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య పరామర్శ



పెళ్ళకూరు స్వర్ణసాగరం జూన్ 10.

మండలంలోని అర్ధమాల గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బోరింగ్ ఆనంద్ ను మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. ఓరింగం ఆనంద్ మాతృమూర్తి ఓరింగం జ్ఞానమ్మ(80) ఇటీవల మృతి చెందింది. దాంతో సంచి వయ్య అర్ధమాల గ్రామానికి చేరుకుని ధ్యానమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట స్థానిక ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఒప్పు వెంకటరత్నం, పార్టీ నాయకులు జెట్టి వేణు యాదవ్, వెంకటయ్య, అట్ల కృష్ణయ్య, ముని రాజా తదితరులు ఉన్నారు.

# జాతీయస్థాయిలో ప్రతిభ కలిగిన వారిని గుర్తించి గౌరవించడమే ఎం.వి.రావు ఫౌండేషన్ లక్ష్యం

కోట స్వర్ణసాగరం జూన్ 10

జాతీయస్థాయిలో ప్రతిభను గుర్తించి,వారి నైపుణ్యాలను పరిశీలించి వారికి అవార్డుతో పాటు రివార్డును అందించడమే ఎం వి రావు ఫౌండేషన్ లక్ష్యమని కృష్ణాజిల్లా విశ్రాంత ఐ.ఏ.ఎస్. అధికారి బి .లక్ష్మీకాంతం అన్నారు.బుధవారం నెల్లూరు జిల్లా కోట మండలం విద్యానగర్ గ్రామంలోని శ్రీ విద్యా వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో జాతీయస్థాయి ఆదిదంపతుల పురస్కారాలు2026 కార్యక్రమానికి బి లక్ష్మీకాంతం సతి సమేతంగా హాజరై స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజలవన చేసి ఘనంగా నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా నిరంతరం స్వయంకృషితో నిరుపేద వర్గాలకు సేవలందిస్తున్న ఎం వి రావు ఫౌండేషన్ ద్వారా తాను ఆదిదంపతుల పురస్కారం అందుకోవడం ఆనందదాయకమని, మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఆణిముత్యాలను గుర్తించి వాటిని వెలికి తీసి వారికి అతి గౌరవంగా సన్మానించి అదేవిధంగా వారికి దిశ నిర్దేశం కల్పించడం ఎంవి రావు ఫౌండేషన్ వారికే దక్కిందన్నారు.మట్టిలో మాణిక్యాలను కళాకారులను, అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో వెలుగు చూడని



అంతరించిపోతున్న కలలను గుర్తించి వారికి సన్మానించడం వారిని ఈ ప్రపంచానికి తెలియజేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ఏం హీరో ఫౌండేషన్ చేస్తున్న సేవలను తాను గుర్తించానని వారు చేస్తున్న కార్యక్రమాలకు త్వరలో గిన్నిస్ బుక్ ఎక్కి అవకాశం ఉందని,లక్ష్మీకాంతం ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ ఆంధ్ర తమిళనాడు ప్రాంతాల నుంచి వివిధ రంగాలలో ప్రావీణ్యం పొందిన కళాకారులు అధికారులు,ప్రజా సేవకులు ఉపాధ్యాయులను గుర్తించి వారికి అత్యంత గౌరవ ప్రధానమైన షీల్డ్ ,ప్రశంసా పత్రం,శిరస్థానం, మెడల్ తో 30 మందిని అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు.స్థానిక భరతనాట్య కళాకారులు, చెక్కభజన కళాకారులు,గాన గంధర్వులు ఆలపించిన, ప్రదర్శించిన నృత్యాలు, ఆహూ తులను అలరించయి.తదుపరి బి లక్ష్మీకాంతం దంపతుల ను,కోట ఎంపీడీవో నాయక్,తాసిల్దార్ జయ జయ రావును,గూడూరు రోటరీ క్లబ్ మరియు జనసేన నాయకులు ముని గిరీష్,మీదురు మల్లికార్జున రావుల తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులను 30 మందిని శ్రీ విద్యా వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులచే అత్యంత వైభవంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ,కార్యదర్శి ఎం విజయలక్ష్మి,విశ్రాంత కృష్ణా జిల్లా కలెక్టర్ బి లక్ష్మీకాంతం,వారి సతీమణి,కోట తాహసిల్దార్ జయ జయ రావు,ఎంపీడీవో నాయక్, మరియు మూడు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిభావంతులు శ్రీ విద్యా వికాస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యాయ బృందం,భజన కళాకారులు,నాట్య కళాకారులు, సన్మాన గ్రహీతలు,స్థానికులు పాల్గొన్నారు.

# సబ్ జైలు మురుగునీటితో గాండ్ల వీధి వాసులకు నరకయాతన,

### వీధిలో నిల్వ చేరుతున్న మురుగు నీటితో రాకపోకలకు తీవ్ర అంతరాయం

### ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని సీపీఎం ఆవేదన,

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తి పట్టణంలోని గాండ్ల వీధి ప్రజలు సబ్ జైలు నుంచి విడుదల అవుతున్న మురుగునీటి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి ఆరోపించారు. బుధవారం సీపీఎం నాయకులతో కలిసి ఆయన గాండ్ల వీధిలో పర్యటించి సమస్యను పరిశీలించారు.సబ్ జైలు వెనుక భాగం నుంచి విడుదల చేస్తున్న మురుగు నీరు నేరుగా వీధిలోకి చేరి నిల్వ ఉంటోందని ఆయన తెలిపారు. దీంతో స్థానికులు దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణంతో ఇబ్బందులు పడటమే కాకుండా, వాహనాలు మరియు పాదచారుల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు వెళ్లే సమయంలో మురుగు నీరు చిందర వందరగా ఎగిసి స్థానికులపై పడుతుండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను పలుమార్లు సబ్ జైలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గంధం మణి విమర్శించారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ సమస్యను సంబంధిత శాఖ అధికారులు తక్షణమే



పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గురవయ్య, వెలివేంద్రం, గురునాధం తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలనకు చరమగీతం పాడి రెండేళ్లు

### వైసీపీ హయాంలో ప్రజాస్వామ్యం, అభివృద్ధి దెబ్బతిన్నాయని విమర్శ

### ఎన్డీయే ప్రభుత్వంతో రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొందని ఉమేష్ రావు వ్యాఖ్య

స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,

రాష్ట్రంలో వైసీపీ పాలన ముగిసి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవడం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఎం. ఉమేష్ రావు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతినడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆయన విమర్శించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలను ప్రజలకు దూరం చేస్తూ వైసీపీ ప్రభుత్వం పరదాల చాటున పాలన సాగించిందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసి భయాందోళనలకు గురిచేసిందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తోందన్నారు.డీఎస్సీ నియామకాల అంశంలోనూ వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అప్పగించిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ గత ప్రభుత్వం అవినీతి, అక్రమా లకు పాల్పడిందని ఆరోపించారు. రాష్ట్ర సంపదను దోచుకునేందుకు అనేక కుంభకోణాలకు



తెరలేపిందని వ్యాఖ్యానించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భారీ స్థాయిలో పాల్గొని ఎన్డీయే కూటమికి చారిత్రాత్మక విజయాన్ని అందించారని ఉమేష్ రావు గుర్తుచేశారు. 175 స్థానాలకు గాను 164 స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడం ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పుగా అభివర్ణించారు. గత రెండేళ్లుగా రాష్ట్రంలో ప్రశాంత, స్వేచ్ఛా యుత వాతావరణం నెలకొని ప్రజలు ఊపిరి పీల్చుకు ంటున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులు, పరిశ్రమలు వస్తుండటాన్ని వైసీపీ జీర్ణించుకోలేక అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నాలను కూడా అడ్డుకునే ధోరణి అవలంబిస్తోందన్నారు. గత ఎన్నికల్లో యువత వైసీపీకి గుణపాఠం చెప్పినా ఆ పార్టీ నాయకత్వంలో ఇంకా మార్పు కనిపించడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్లపాలెం పీఏసీఎస్ చైర్మన్ బీమాల భాస్కర్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, గంగనపల్లి రమేష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అభివృద్ధి





### మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం...

పెళ్లకూరు స్వర్ణ సాగరం జూన్ 10.

కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని మాజీ ఎంపీ నిలవల సుబ్రహ్మణ్యం వెల్లడించారు. బుధవారం పాలచ్చురు, దిగువ చావలి గ్రామాల్లో కొత్తగా మంజూరైన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాల నిర్మాణాల కోసం భూమి పూజ చేపట్టారు. కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతుల పట్టి భవన నిర్మాణాల కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన జగన్ పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఘాటుగా విమర్శించారు. అమ్మ ఒడి పథకం పేరుతో ప్రతి ఒక్కరికి 15000 చొప్పున ఇస్తామని ఒక్కో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నట్లు విమర్శించారు. కానీ చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతున్న ప్రతి ఒక్కరికి 15000 చొప్పున తల్లికి వందనం పేరుతో తల్లి ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో రెండు కోట్ల 30 ఆరు లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ల కోసం కొత్త భవన నిర్మాణాలను ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో మాట్లాడి నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజల కోసం పరితపిస్తున్న చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లే లాగా ప్రతి ఒక్కరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులను దీవించాలని కోరారు. నియోజకవర్గంలో పేదలకు పక్కా గృహాలు, మారుమూల గ్రామాలకు రోడ్లు, మంచినీరు సరఫరా తదితర అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే విజయ్ శ్రీని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శిరసనం భేటీ చైతన్య కృష్ణారెడ్డి, కాటంరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, అక్కరపల్లి మాధవరెడ్డి, అక్కరపల్లి రవి రెడ్డి, ఓడూరు రాకేష్ రెడ్డి, లోకేష్ చౌదరి, మునిష్, నాగేంద్ర రెడ్డి, భాస్కరయ్య తదితరులు